ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు నిధులు

● ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి

పుల్గంబండతండా పాఠశాలలో నీటి పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తున్న ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 : అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి మండలంలోని 23 పాఠశాలలకు రూ. 44.40 లక్షలు మంజూరైనట్లు ఎంపీడీఓ సోమసుందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పులగంబండ తండా ప్రాథమిక పాఠశాలలో తాగునీటి కోసం పైప్‌లైన్ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, టాయిలెట్స్, తరగతి గదుల్లో ఫ్యాన్లు, మరమ్మతులు, సోలార్ ప్యానల్స్ అమర్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మండలంలో మొత్తం 23 పాఠశాలలకు నిధులు మంజూరైనట్లు పేర్కొన్నారు. పాఠశాల సామర్థ్యాన్ని బట్టి నిధులు విడుదల చేశారని, త్వరలోనే పనులు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటరమణ, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ విజయకుమారి, నేరేడుచర్ల, పుల్గంబడం తండా పాఠశాలల హెచ్ఎంలు బట్టు మధు, శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి ఇంజ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం


నేరేడుచర్ల : వైద్యాధికారికి శానిటైజర్ బాటిల్స్ అందిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పీహెచ్‌సీలో సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్యాధికారి నాగిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మారుతున్న జీవనశైలికి అనుగుణంగా అలవాట్లను మార్చుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా జీవించవచ్చని అన్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రికి శానిటైజర్ బాటిళ్లను అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, పీహెచ్‌సీ సీహెచ్ఓ శ్రీనివాస్, క్లబ్ సభ్యులు జిలకర రామస్వామి, గుండా సత్యనారాయణరెడ్డి, కర్రీ సూర్యనారాయణరెడ్డి, మాతంగి సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు

బీమా చెక్కు అందజేత

నేరేడుచర్ల : చెక్కును అందజేస్తున్న ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ జ్యోతిలక్ష్మి

నేరేడుచర్ల, ఏప్రిల్ 8 : మండలంలోని దిర్శించర్ల గ్రామానికి చెందిన దాసరి సైదులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతడు స్థానిక ఎస్‌బీఐలో పీఎం సురక్ష బీమా యోజన పాలసీ కలిగి ఉండడంతో అతడి కుటుంబానికి రూ. 2 లక్షల బీమా చెక్కును సోమవారం ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ కోయ జ్యోతిలక్ష్మి అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఖాతాదారులు ఏడాదికి రూ.20 చెల్లించి పీఎం సురక్ష బీమా తీసుకోవాలన్నారు. ఏడాదికి కేవలం వెయ్యి రూపాయల ప్రీమియంతో రూ.20 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని ఎస్‌బీఐ కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఫణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

నడిగూడెం కోటలో భారీ జాతీయజెండా ఏర్పాటుకు స్థల పరిశీలన

నడిగూడెం కోటలో జాతీయ జెండా ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్న జిందాల్ సీఈఓ అసిమ్‌కోలి

నడిగూడెం, ఏప్రిల్ 8 : నడిగూడెం కోటలో జాతీయ జెండా రూపకల్పన చేసిన పింగళి వెంకయ్య సేవలను స్మరించుకునేందుకు నేషనల్ ఫ్లాగ్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా స్వచ్ఛంద సంస్థ కోటలో 70 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దాంతో కోటలో జెండా ఏర్పాటు చేయాల్సిన స్థలాన్ని సోమవారం నవీన్ జిందాల్ స్టీల్ కంపెనీ సీఈఓ, మేజర్ జనరల్ అసిమ్‌కోలి పరిశీలించారు. కార్యక్రమంలో సోల్జర్స్ ఫౌండేషన్ చైర్మన్ కల్నల్ సుంకర శ్రీనివాస్, సభ్యులు రాజేశ్, డాక్రీ, డైరెక్టరు హిమబిందు, చరిత్ర పరిశోధకుడు జితేంద్రబాబు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

● సిరి ఫౌండేషన్ చైర్మన్ గోపయ్య

అనంతగిరి, ఏప్రిల్ 8: పురుగుల మందులు, రసాయన ఎరువులు వినియోగించకుండా సహజసిద్ధమైన పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తే పోషక విలువలు పెరగడంతో పాటు అధిక దిగుబడి వస్తుందని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపయ్య తెలిపారు. సోమవారం మండలంలోని కొత్తగూడెంలో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనిక ఎరువుల వాడకంతో రైతులకు పెట్టుబడి భారం పెరగడంతో పాటు కూరగాయలు సైతం విషతుల్యంగా మారుతున్నాయని పేర్కొన్నారు. దాంతో ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారన్నారు. రైతులకు అందుబాటులో ఉండే జీవామృతం, పశువులు పెంటవాడటం వల్ల భూసారం పెరిగి మొక్కల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చీడ పీడల నివారణకు వేప గింజల ద్రావణం, నిమ్మరసం, దశపత్ర కషాయం పిచికారీ చేయాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

పేరు మార్పు
పర్వతం కృష్ణ తండ్రి లేట్ పర్వతం రాములు, వయస్సు 59 సం॥, వృత్తి వ్యాపారం, నివాసం గ్రా॥ అన్నంపట్ల, మం॥బీబీనగర్, జిల్లా: యాదాద్రి భువనగిరి. నేను గతములో పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకోగా అందులో నా యొక్క ఇంటిపేరు (మా భార్య ఇంటిపేరు కూడా) పర్వతం "PARVATHAM" కు బదులుగా పర్వతై "PARVATHAI" అని నమోదు అయింది. దానిని సరిచేసి ఇంటి పేరు పర్వతం "PARVATHAM" గా మార్చునైనది గమనించగలరు.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపులే: 9182777638

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

● ముస్లింల ఉపవాస దీక్షలు ఫలించాలి

● మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ఇఫ్తార్‌విందులో పాల్గొన్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 8 : ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక.. అల్లా దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలి.. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు చేసే ఉపవాస దీక్షలు ఫలించాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాల్లో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త బోధనలు సమాజానికి ఆదర్శమన్న ఎమ్మెల్యే సమాజం బాగుండాలని, ప్రకృతి కరుణించాలని అల్లాను ప్రార్థించాలని కోరారు. రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో, సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ రియాజుద్దీన్, కౌన్సిలర్ తాహెర్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు సోమగాని లక్ష్మణ్‌నాయుడు, సిరాజ్, సయ్యద్ సలీం, కరాటే సయ్యద్, గౌస్ మహ్మద్, మొహినొద్దీన్, కాంట్రాక్టర్ జలీల్ పాషా, ఎస్‌కే. రఫీ, ముస్లిం మత పెద్దలు, పెద్ద సంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు.

ధాన్యం తూకాల్లో మోసం చేస్తే చర్యలు

● ఆర్‌డీఓ వేణుమాధవ్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున ఆర్‌డీఓ వేణుమాధవ్

నూతనకల్, ఏప్రిల్ 8 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు తూకాల్లో రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్‌డీఓ వేణుమాధవ్ హెచ్చరించారు. సోమవారం మండలంలోని చిల్పకుంట్ల, తాళ్లసింగారం, నూతనకల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కాంటాలు త్వరగా పూర్తి చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ఆయన వెంట తాసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ ఇందిర, వ్యవసాయశాఖ అధికారి మురళీబాబు, ఏపీఎం కర్ణాకర్, ఏఈఓ జానయ్య ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఆత్మకూర్.ఎస్ : మండలంలోని నెమ్మికల్ గ్రామంలో 254, 255, 256, 257 పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ వేణు మాధవరావు సోమవారం పరిశీలించారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని సూచించారు. సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ బూత్‌ల ఏర్పాటు విధానంపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట తాసీల్దార్ వినోద్‌కుమార్, ఆర్ఐ అంజయ్య ఉన్నారు.

శంభులింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, ఏప్రిల్ 8 : మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామున స్వామివారికి పంచామృతాభిషేకాలు, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కంకుమ పూజలు చేశారు. అనంతరం స్వామివారిని పూలతో అలంకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ పాల్గొన్నారు.

రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నాగారం, ఏప్రిల్ 8 :మండలంలోని ఈటూరు బిక్కేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ పి. వెంకట్‌రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈటూరు గ్రామ సమీపంలోని బిక్కేరు వాగు నుంచి అనుమతులు లేకుండా ఆదివారం రాత్రి రెండు ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నామని, ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామని, డ్రైవర్, ఓనర్లపై కేసు నమోదు చేశామని తెలిపారు. మండలంలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

దేశం కోసం ప్రార్థన

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 8 : మండలంలోని నెమ్మికల్ డబ్ల్యూఎంఈఈ షాలోమ్ ప్రార్థనా మందిరంలో పాస్టర్స్ ఫెలోషిప్ మండలాధ్యక్షుడు జి.శాంతయ్య ఆధ్వర్యంలో సోమవారం దేశం కోసం ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. భారత్ సెక్యులర్ దేశమని, అన్ని మతాలు, కులాలు వేరైనా ప్రజలంతా కలిసి ఉండి, భిన్నత్వంలో ఏకత్వం కలిగి ఉంటారన్నారు. ప్రతి ఒక్కరూ మరొకరి మతాన్ని గౌరవించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఫెలోషిప్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు ఎల్.షద్రాయి, నాయకులు ఇంజమూరి గాబ్రియేల్, డాక్టర్ జలగం జేమ్స్, యడవెల్లి అబ్రహం, పుల్లూరి బోయజ్, సూరబోయిన దావీదు, శ్యాగ యాకోబు, బానోతు సుధాకర్, ధరావత్ సైదానాయక్, నకిరేకంటి సైమన్, బొల్లెద్దు మోజెస్, చిల్కూరి బాలరాజు, నర్సింహాచారి, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు

విశ్వనాథ ఆలయానికి వెండి పాత్ర బహూకరణ

బొడ్రాయిబజార్, ఏప్రిల్ 8 : సూర్యాపేటలోని విశ్వనాథ సహిత అన్నపూర్ణస్వామి ఆలయానికి జిల్లా కేంద్రానికి చెందిన కొత్త శివకుమార్, రమాదేవి దంపతులు సోమవారం వెండి దాలపాత్రను బహూకరించారు. పాత్రను ఆలయ ప్రధానార్చకుడు వలివేటి వీరభద్రశర్మకు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు వీరభద్రశర్మ, సహాయ అర్చకుడు సాగర్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

హుజూర్‌నగర్, ఏప్రిల్ 8 : హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని గోవిందాపురం గ్రామానికి చెందిన దేవిశెట్టి నరేష్‌కు చెందిన గడ్డివాము ఆదివారం రాత్రి దగ్ధమైంది. రైతు 3వేల గడ్డి మోపులను తీసుకొచ్చి తన పొలం వద్ద వాము పేర్చాడు. ప్రమాదవశాత్తు గడ్డివాముకు నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయాయి. దాంతో రూ.3 లక్షల నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు.

తాగునీటి ఎద్దడిని నివారించాలి

● సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు

గరిడేపల్లి, ఏప్రిల్ 8 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

హుజూర్‌నగర్, ఏప్రిల్ 8 : రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో పనిచేసే ముస్లిం ఉపాధ్యాయులకు పాఠశాల చైర్మన్ తుమ్మ మర్రెడ్డి, డైరెక్టర్ సరిత సోమవారం రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దిల్షాద్, నసీమా, రహమత్, అమీనా, సన, కవిత, మౌనిక, ప్రజ్ఞ, రేణుక, నవ్య, గీత, స్వాతి, జ్యోతి, వినీత, రాధ, హైమావతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న పాఠశాల చైర్మన్ మర్రెడ్డి

వరి ధాన్యానికి బోనస్ చెల్లించాలి

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, ఏప్రిల్ 8 : రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాకు రూ.500ల చొప్పున బోనస్ చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాకు రూ. 500 చొప్పున బోనస్ చెల్లిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, కానీ హామీ అమలుకు ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. ఇప్పటికే వ్యవసాయ మార్కెట్‌లో రైతులు పోసిన ధాన్యాన్ని కొనుగోలు చేశారని, దానికి మద్దతు ధరతో పాటు రూ. 500ల బోనస్ చెలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఐకేపీ కేంద్రాల్లో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యానికి సైతం బోనస్ చెల్లించాలన్నారు. ఎన్నికల నిబంధనల సాకుతో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదే తప్ప బోనస్ చెల్లించే దిశగా చర్యలు చేపట్టడం లేదని పేర్కొన్నారు. రైతులకు బోనస్ చెల్లించకుంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్ పార్టీకి తగిన శాస్తి చేస్తారని హెచ్చరించారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ సైతం వెంటనే అమలు చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

● వైస్ ఎంపీపీ వెంకన్న

ఆత్మకూర్.ఎస్, ఏప్రిల్ 8 : వేసవి తీవ్రత పెరుగుతున్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వైస్ ఎంపీపీ నేరెళ్ల వెంకన్న సూచించారు. మండల సర్వసభ్య సమావేశం సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ బోర్లతో పాటు చేతి పంపులు రిపేర్ చేయించాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉందని, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, నీడ వసతి కల్పించాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కాంటా వేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీఓ ఆసిమ్, తాసీల్దార్ వినోద్‌కుమార్, ఎంపీఓ సంజీవ, ఎంఈఓ ధారాసింగ్, దివ్య, ఏఈలు రవికుమార్, బాబురావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

మద్దిరాల, ఏప్రిల్ 8 : మండలంలోని మామిండ్లమడవ గ్రామంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో నల్లబెల్లాన్ని పట్టుకున్నారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, ఏఈఎస్ కిషన్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మామిండ్లమడవ గ్రామంలో నల్లబెల్లం డంప్ చేస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం తనిఖీలు చేపట్టింది. బొలేరో, ఆటోల్లో తరలిస్తున్న 63 బస్తాల నల్లబెల్లం, 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. నల్లబెల్లాన్ని తరలిస్తున్న షేక్ సైదా వాహనాలను వదిలి పారిపోగా అతడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నల్లబెల్లంతో పాటు వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నల్లబెల్లం విక్రయాలకు సంబంధించి ఏదైన సమాచారం ఉంటే ఎక్సైజ్ కార్యాలయానికి తెలుపాలని సూచించారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ రాకేశ్, ఎస్ఐ మల్లేశ్, గోపాల్‌రావు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మామిండ్లమడవ గ్రామంలో పట్టుకున్న నల్లబెల్లం బస్తాలు

చెరువు మట్టి అక్రమంగా తరలిస్తే చర్యలు

● నీటిపారుదలశాఖ డీఈఈ స్వామి

మఠంపల్లి, ఏప్రిల్ 8 : గ్రామాల్లోని చెరువుల్లో మట్టిని దళారులు అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని నీటిపారుదలశాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ స్వామి సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రైతుల పేరుతో దళారులు మట్టిని అక్రమంగా తరలించి ప్రభుత్వ వనరులను కొల్లగొట్టడం, చెరువుశిఖంలో మట్టిని పోసి చెరువుని ఆక్రమించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. చెరువు మట్టిని దళారులు ఇటుక బట్టీల వ్యాపారులకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, ఇదంతా నీటిపారుదలశాఖ అనుమతితోనే జరుగుతుందని ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. చెరువు మట్టి తోలేందుకు, విక్రయించేందుకు ఎవరికీ అనుమతి ఇవ్వలేదని తెలిపారు.

బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు


కంచర్ల కృష్ణారెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అప్పారావుగౌడ్

కోదాడ రూరల్, ఏప్రిల్ 8: బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త దొంతగాని అప్పారావుగౌడ్ సోమవారం కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు వివరించి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

వడదెబ్బపై కూలీలకు అవగాహన

తిరుమలగిరి, ఏప్రిల్ 8 : ఎండలు తీవ్రమవుతున్న ప్రస్తుత తరుణంలో వడదెబ్బ బారి నుంచి రక్షించుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మండలంలోని తొండ గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు సోమవారం జిల్లా ఎపిడమిస్ట్ డాక్టర్ సతీశ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉదయం 10 లోపు సాయంత్రం 4 గంటల తర్వాత పనికి వెళ్లాలని సూచించారు. ఎక్కువగా నీళ్లు తాగాలని, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తీసుకోవటం మంచిదని సూచించారు. ఎండలో వెళ్లాల్సి వస్తే కాటన్ దుస్తులు ధరించి, టోపీ లేదా గొడుగు వెంట తీసుకెళ్లాలని సూచించారు. అన్ని గ్రామాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆయన వెంట సీహెచ్ఓ బిచ్చునాయక్, వైద్యసిబ్బంది ఉన్నారు.

ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

మఠంపల్లి : ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ జానకిరాములు సూచించారు. మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో ఉపాధి పనులను పరిశీలించారు. ఎండతీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 నుంచి 8 గంటల వరకు పని ముగించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ భిక్షం, ఏపీఓ ఉమ, టీఏ బుంగయ్య ఉన్నారు.


తిరుమలగిరి : తొండ గ్రామంలో వడదెబ్బపై ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సతీశ్

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

మద్దిరాల : మండల కేంద్రంతో పాటు చందుపట్ల గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు సోమవారం ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండలో పనిచేసే సమయంలో వడదెబ్బ తగులకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బ తగిలితే వెంటనే ప్రథమ చికిత్స చేసి ఆస్పత్రికి తరలించాలని సూచించారు. కూలీలకు షేడ్‌నెట్‌తో పాటు తాగునీటి సౌకర్యం కల్పించాలని కార్యదర్శి తరుణ్ తెలిపారు.

హాస్టల్ ఉద్యోగి సూసైడ్ నోట్ కలకలం

కోదాడ రూరల్, ఏప్రిల్ 8 : ''హాస్టల్ వార్డెన్, ఏబీసీడబ్ల్యూఓ వేధింపులతో ఆత్మహత్య చేసుకుంటున్నా.. పిల్లలు జాగ్రత్త'' అంటూ హాస్టల్ ఉద్యోగి లేఖ రాసి ఇంటి నుంచి వెళ్లిపోవడం కోదాడ పట్టణంలో సోమవారం కలకలం సృష్టించింది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నయానగర్ బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో పట్టణానికి చెందిన కంపాటి గోపయ్య అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. హెచ్‌డబ్ల్యూఓ, ఏబీసీడబ్ల్యూఓ కావాలనే తన రెండు నెలల వేతనం, వార్షిక ఇంక్రిమెంట్, మెడికల్ బిల్స్, 12 సంవత్సరాల ఇంక్రిమెంట్ రాకుండా చేస్తూ.